క్లుప్తంగా

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే చర్యలు

మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి

తుర్కయంజాల్: బహిరంగ ప్రదేశాలు, రోడ్లకు ఇరువైపులా చెత్త వేసే వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కె.అమరేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, సిబ్బందికి తగిన సలహాలు, సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కవర్లు వినియోగించొద్దని.. ప్రతీ ఒక్కరు జ్యూట్ బ్యాగులను వెంటతీసుకెళ్లాలని సూచించారు. దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ సత్యనారాయణ, ఏఈఈ మల్లికార్జున్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ఈఈ హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

కుక్కలకు యాంటీ రేబిస్ టీకా



శునకానికి యాంటీ రేబిస్ టీకా వేస్తున్న డాక్టర్ భానునాయక్

కడ్తాల్: ప్రపంచ జోనోసెస్(జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే అంటు వ్యాధులు) దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని పశువైద్య కేంద్రంలో యాంటీ రేబిస్ టీకా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి భాను నాయక్ మాట్లాడుతూ.. జంతువుల నుంచి మనుషులకు అంటు వ్యాధులు సోకకుండా పెంపుడు జంతువులకు టీకా వేస్తున్నామన్నారు. ఈ శిబిరంలో సుమారు 30 కుక్కలకు టీకా వేశామన్నారు. ఈ కార్యక్రమంలో జేఓ రాజేశ్, వెటర్నరీ అసిస్టెంట్ రమేశ్, సిబ్బంది సంజీవ, అప్సర్, రైతులు రాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రామానికి 8వేల మొక్కలు



మొక్కలు నాటేందుకు తీసిన గుంతలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

యాచారం: వర్షాలు కురిసిన వెంటనే గ్రామాల్లో మొక్కలు నాటేందుకు గుంతలు సిద్ధంగా ఉంచాలని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని గునుగల్‌లో శనివారం మొక్కలు నాటేందుకు తీసిన గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో 8వేల మొక్కలు నాటేందుకు గుంతలు తీయించాలని ఈజీఎస్, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులైన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గ్రామాల్లోని ఏర్పాటు చేసిన వెంచర్లల్లోనూ పది శాతం భూమిలో మొక్కలు నాటేలా కృషి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ లింగయ్య, ఈసీ శివశంకర్‌రెడ్డి ఉన్నారు.

తాటి, ఈత మొలకలు నాటండి

ఎక్సైజ్ సీఐ బద్యానాద్‌చౌహాన్



ఆమనగల్లు: ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో గౌడ కులస్తులు, గీత కార్మికులు తాటి, ఈత, ఖర్జూర మొలకలు నాటాలని ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాద్ చౌహాన్ సూచించారు. పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం సీఐ విలేకరులతో మాట్లాడుతూ.. ఎక్సైజ్ పరిధిలోని ఆమనగల్లు,మాడ్గుల,తలకొండపల్లి,కడ్తాల మండలాల్లో మొక్కలు కావాల్సిన వారు ఆమనగల్లు ఎక్సైజ్ స్టేషన్‌లో సంప్రదించాలని సీఐ సూచించారు.

పైప్‌లైన్స్ లీకేజీలుండొద్దు

మండల పంచాయతీ అధికారి శ్రీలత

యాచారం: తాగునీటి పైపులైన్స్ లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల పంచాయతీ అధికారి శ్రీలత సూచించారు. శనివారం ఆమె తన చాంబరులో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ... నీటి ట్యాంకులు ప్రతీ పదిహేను రోజులకోసారి శుభ్రం చేయాలని, నీటి ట్యాంకు కప్పులు ఉండాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో విషజ్వరాలు సోకితే వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలన్నారు.

నేటి నుంచి ప్రవచన సప్తాహం

వనస్థలిపురం: టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్, వనస్థలిపురం భక్త సమాజం సంయుక్త ఆధ్వర్యంలో శివ మార్కండేయ దేవాలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 13 వరకు ప్రవచన సప్తాహం నిర్వహిస్తున్నట్లు ధర్మాచార్య శ్రీరాములు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

పోరాట యోధుడు జగ్జీవన్ రామ్



కడ్తాల్: నివాళి అర్పిస్తున్న జగ్జీవన్‌రామ్ యూత్ కమిటీ సభ్యులు

బాబూజీగా పేరొందిన జగ్జీవన్ రామ్ అంటరాని వర్గాల వారికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని పలువురు నాయకులు అన్నారు. శనివారం ఆయన వర్ధంతిని నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.. సామాజిక సమానత్వంపై ప్రజలను చైతన్య పరిచేందుకు అహర్నిశలు శ్రమించారని గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు అమలు చేశారన్నారు. ఈ నందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రతీ ఒక్కరు ఆయన మార్గంలో నడవాలని సూచించారు. – సాక్షి నెట్‌వర్క్



తలకొండపల్లి: నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మంచాల: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

పట్టు పురుగుల పెంపకంతో లాభాలు

- జిల్లా ఉద్యాన సహాయ సంచాలకుడు సంజయ్ కుమార్



పట్టు పురుగుల పెంపకం గదిని పరిశీలిస్తున్న సంజయ్‌కుమార్, ముత్యాలు

తలకొండపల్లి: పట్టు పురుగుల పెంపకంతో అధిక లాభాలుంటాయని జిల్లా ఉద్యాన సహాయ సంచాలకులు సంజయ్ కుమార్ అన్నారు. వ్యవసాయానికి అనుబంధంగా పట్టు పురుగుల పెంపకాన్ని చేపట్టి ఆర్థికంగా లబ్ధి పొందాలని రైతులకు సూచించారు. మండల పరిధిలోని బల్సులపల్లిలో కాలు నాయక్ పట్టు పురుగుల మల్బరీ తోట, పురుగుల పెంపకం గదిని శనివారం ఆయన మండల ప్రత్యేకాధికారి ముత్యాలుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన సహాయ సంచాలకులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పట్టు పురుగుల పెంపకానికి సబ్సిడీల రూపంలో రాయితీ కల్పిస్తోందన్నారు. పట్టు పురుగుల షెడ్ నిర్మాణానికి ఎస్సీ, ఎస్టీలకు రూ.2.92లక్షలు, బీసీలు, ఇతరులకు రూ.2.25లక్షలు, ప్లాంటేషన్‌కు ఎస్సీ, ఎస్టీలకు రూ.78వేలు, బీసీ, ఇతరులకు రూ.60వేలు అందజేస్తుందని వివరించారు. కాలూ నాయక్‌కు షెడ్ రాయితీ మంజూరు చేయిస్తామన్నారు. షెడ్ పూర్తి చేసినట్లు, అవసరమైన నివేదికలను సంబంధిత అధికారులకు అందజేస్తామన్నారు.

యాదయ్యగౌడ్‌కు ఘన నివాళి



నివాళి అర్పిస్తున్న నాయకులు

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవుని పడకల్‌కు చెందిన జినుకుంట్ల యాదయ్యగౌడ్ దశదిన కర్మ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బాలాజిసింగ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. యాదయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, నాయకులు స్వామిగౌడ్, కృష్ణగౌడ్, కుమార్‌గౌడ్, బుచ్చమ్మ, చంద్రకళ, దీక్షిత్‌గౌడ్, అక్షిత్, కల్యాణ్, గణేశ్, భావన, జయంత్‌గౌడ్, రోహిత్‌గౌడ్, విఠలయ్యగౌడ్, అంజయ్యగౌడ్, మున్నయ్యగౌడ్, రాజేందర్‌గౌడ్, యాదయ్యగౌడ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శంకర్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు రవి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు శ్రమించాలి

ఇబ్రహీంపట్నం రూరల్: సాంకేతిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలని రాష్ట్ర అడ్మిషన్స్ ఫీ రెగ్యులేటరీ కమిటీ చైర్మన్ జస్టిస్ ఎ.గోపాల్‌రెడ్డి సూచించారు. శనివారం ఆదిబట్ల మున్సిపల్ పరిధిలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల 20వ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జస్టిస్ గోపాల్‌రెడ్డి, ఎస్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ చౌహాన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బీఈ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులకు జ్ఞాపిక, బంగారు పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ వెంకటరాఘవ చెరబుడ్డి, ప్రిన్స్‌పాల్ రామమోహన్‌రెడ్డి, డైరెక్టర్ రామశాస్త్రి, వైస్ ప్రిన్స్‌పాల్ శివారెడ్డి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ నయనతార,అడ్వాయిజరీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, సీనియర్ ప్లేస్‌మెంట్ అధికారి విజయమేరీ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పట్టా అందజేస్తున్న రాష్ట్ర అడ్మిషన్స్ ఫీ రెగ్యులేటరీ కమిటీ చైర్మన్ జస్టిస్ గోపాల్‌రెడ్డి

జీవుల మనుగడకు చెట్లే జీవనాధారం



వనమహోత్సవం కార్యక్రమంలో వనస్థలిపురం నారాయణ పాఠశాల విద్యార్థులు

వనస్థలిపురం: జీవుల మనుగడకు చెట్లే ఆధారమని, అందువల్ల సమాజంలో ప్రతిఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని నారాయణ పాఠశాల డీఎస్ జోన్ ఏజీఎం హేమంబర్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శనివారం వనస్థలిపురంలోని నారాయణ పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం హేమంబర్ మాట్లాడుతూ భావితరాలకు మంచి వాతావరణం అందించాలంటే మొక్కలు నాటడంతోనే సాధ్యమని లేకపోతే కాలుష్యం కారణంగా భవిష్యత్ తరాలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. అందుకే విద్యార్థులకు చిన్ననాటి నుంచే చెట్ల ప్రాధాన్యత గురించి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవిప్రసాద్, ప్రిన్సిపాల్ భవానీ, డీన్స్ రామలింగం, చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ సుమారాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కూలిన తహసీల్దార్ కార్యాలయ ప్రహరీ

ఆమనగల్లు: తహసీల్దార్ కార్యాలయం ప్రహరీ కూలిపోయింది. మూడు రోజులుగా కురిసిన వర్షానికి కార్యాలయం ముందు భాగంలో ఉన్న ప్రహరీ శుక్రవారం రాత్రి కూలింది. రాత్రి సమయంలో కూలడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. గతంలోనూ ప్రహరీ కూలగా మరోమారు నిర్మించారు.



ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా జంగమయ్యగౌడ్



నియామకపత్రాన్ని అందుకుంటున్న రంగా జంగమయ్యగౌడ్

అబ్దుల్లాపూర్‌మెట్: ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా కవాడిపల్లి గ్రామానికి చెందిన రంగా జంగమయ్యగౌడ్ రెండవ సారి నియమితులయ్యారు. ఈ మేరకు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్,బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ జంగమయ్యగౌడ్‌కు నియామకపత్రం అందజేశారు. తనపై నమ్మకంతో మరో అవకాశం ఇచ్చినందుకు పార్టీ పెద్ద లకు కృతజ్ఞతలు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం



అబ్దుల్లాపూర్‌మెట్: రోడ్డు దాటుతున్న వ్యక్తిని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. కొత్తగూడెం చౌరస్తాలో శనివారం తెల్లవారుజామున ఓ గుర్తు తెలియని వ్యక్తిని ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాలైన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించగా ఎటువంటి ఆధారాలు లభించలేదు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి శరీరంపై లేత ఆకుపచ్చ నలుపు గీతల చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని.. సబంధీకులు ఎవరైనా ఉంటే ఠాణాలో సంప్రదించాలన్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

బోరుబండి ఢీకొని వ్యక్తికి గాయాలు

ఇబ్రహీంపట్నం రూరల్: బోరుబండి బైక్‌ను ఢీకొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన ఇబ్రహీంపట్నం పోలిస్ స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం గ్రామానికి చెందిన పోట్లచెరువు బాల్‌రాజ్ మంగళ్‌పల్లి గేటు నుంచి స్వగ్రామానికి బైక్‌పై వస్తున్నాడు. ఈ క్రమంలో పోచారం సమీపంలోని సంతోషమాత రైస్‌మిల్లు వద్దకు రాగానే వెనకాల నుంచి బైక్‌ను బోరుబండి ఢీకొట్టింది. ఈ ఘటనలో బాల్‌రాజ్ కిందపడి, గాయాల పాలయ్యాడు. గమనించిన గ్రామస్తులు క్షతగాత్రున్ని వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. బోరుబండి డ్రైవర్‌ను పట్నం పోలీసులకు అప్పగించి, ఘటనపై ఫిర్యాదు చేశారు. గాయపడిన వ్యక్తి కోమాలోకి వెళ్లినట్లు తెలిసింది.

ఆమనగల్లు ఎస్ఐ శ్రీనివాసులు బదిలీ

ఆమనగల్లు: ఆమనగల్లు ఎస్ఐగా పనిచేస్తున్న శ్రీనివాసులు ఆర్‌జీఐఏ పోలీసు స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ మేరకు సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆమనగల్లు ఎస్ఐ శ్రీనివాసులును ఆర్‌జీఐఏ పోలీసు స్టేషన్‌కు బదిలీ చేయగా... అక్కడ పనిచేస్తున్న బి.వెంకటేశ్‌ను ఆమనగల్లు ఎస్ఐగా బదిలీ చేశారు. కాగా తొమ్మిది రోజుల క్రితమే ఆమనగల్లు ఎస్ఐగా శ్రీనివాసులు బాధ్యతలు తీసుకున్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పీఆర్టీయూ నాయకులు

పదోన్నతి పొందిన టీచర్లకు సన్మానం

కడ్తాల్: మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల నుంచి 22 మంది ఉపాధ్యాయులు పదోన్నతిపై బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని విద్యావనుల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సర్దార్‌సింగ్, నోడల్ అధికారి జంగయ్య, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు చీమర్ల రాధాకృష్ణారెడ్డి, పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి పద్మావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువతతోనే దేశాభివృద్ధి సాధ్యం

ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు

ఇబ్రహీంపట్నం రూరల్: యువత వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు అన్నారు. జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని శ్రీదత్త ఇంజనీరింగ్ కళాశాలలో క్రికెట్ టోర్నీ నిర్వహించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ మాట్లాడుతూ.. యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ఏబీవీపీ గ్రేటర్ అధ్యక్షుడు రావుల కృష్ణ మాట్లాడుతూ.. యువత అభివృద్ధి, సంక్షేమం, సమస్యలపై సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ, ఎస్ఐ మారయ్య, శ్రీదత్త కళాశాల ప్రిన్స్‌పాల్ సింథిల్స్, ఏబీవీపీ విభాగ్ సంఘటన మంత్రి పృథ్వీరాజ్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీరామ్, వీరపట్నం జిల్లా కన్వీనర్ మల్లికేడీ సాయిచరణ్, జగదీష్, మహేందర్, మైలారం పవన్, శివ, సాయి చరణ్, ఆదిత్య, అజయ్, జశ్వంత్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న ఏసీపీ రాజు తదితరులు

శ్యాంప్రసాద్ ముఖర్జీ.. ఆదర్శప్రాయుడు

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లచ్చిరెడ్డి

మంచాల: దేశ సమైఖ్యతకు అహర్నిశలు శ్రమించిన దేశభక్తుడు.. ప్రతీ ఒక్కరికి ఆదర్శ ప్రాయుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంత్యుత్సవాలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాండాల జంగయ్య గౌడ్, వెంకట్‌రెడ్డి, రాజు, రాజేందర్‌రెడ్డి, రాజు గౌడ్, సురేశ్, వెంకటేశ్, శేఖర్, పూర్ణ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీజేపీ శ్రేణులు

కాలనీల ప్రతినిధుల హాజరు తప్పనిసరి

వనస్థలిపురం: వనస్థలిపురం తూర్పు కాలనీల జేఏసీ ఆధ్వర్యంలో ట్రాఫిక్, శానిటేషన్ తదితర సమస్యలపై ఆదివారం ఉదయం 8.30 గంటలకు కమలానగర్ కాలనీలోని కమ్యూనిటీ హాలులో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జేఏసీ అధ్యక్ష, కార్యదర్శులు దీపావళి శ్రవణ్‌కుమార్, గుత్తా లక్ష్మణ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రాజప్పనగర్ కాలనీలో సమావేశమైన జేఏసీ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆదివారం జరిగే సమావేశంలో ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు, మున్సిపల్ అధికారులు పాల్గొంటున్నారని, కాలనీల ప్రతినిధులు తప్పనిసరిగా హాజరై సమస్యలను నేరుగా వారి దృష్టికి తీసుకరావచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీనివాస్, ఎస్.సుధీర్‌రెడ్డి, బి.జలంధర్‌రెడ్డి, టీ.వీ.రావు, సుబ్బారావు, సి.దివాకర్ లింగం పాల్గొన్నారు.



రాజప్పనగర్‌లో సమావేశమైన తూర్పు కాలనీల జేఏసీ ప్రతినిధులు

రూ.9లక్షలతో సీసీ రోడ్డు



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ సునీల్

తుర్కయంజాల్: వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నాని మున్సిపల్ పరిధి కమ్మగూడ 18వ వార్డు కౌన్సిలర్ కాకుమాను సునీల్ అన్నారు. శనివారం ఆయన రూ.9లక్షల అంచనా వ్యవయంతో భవానీపురం కాలనీలో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ సహకారంతో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రవి కుమార్, రామయ్య, సుధాకర్, ప్రకాశ్, కిరణ్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'దండోరా రజతోత్సవం' విజయవంతం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కడ్తాల్: దండోరా రజతోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వెంకటరమణ, నియోజక వర్గ ఇన్‌చార్జి యాదగిరి అన్నారు. శనివారం వారు మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రజతోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగ హక్కుల ఉద్యమం మెదలై 30 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు మాదిగ, ఉప కులాల ప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి, రామస్వామి, ప్రవీణ్, కృష్ణ, రమేశ్, నరేశ్, వసంత, సాలమ్మ తదితరులున్నారు.

PUBLIC NOTICE

Notice is hereby issued informing that my client Mrs. Cynthia Grace Sathuluri, W/o. Sandeep Joshi, aged 47 years, R/o. H.No. 16-1-24/248/2RT, Saidabad Colony, Hyderabad, Telangana - 500059 intendsto purchase an Immovable property from its owner Sri Achana Balaraj, S/o. Achana Mallaiah, aged 41 years, R/o. H.No. 3-65, Raipolu Village, Ibrahimpatan Mandal, R.R.District, Open Unit No. HGL-47 (North Part) admeasuring 260Sq.Yards or 217.38 Sq. Meters (out of 480 yards) in H.Phase, II Sector, Goldlines, Dream City-II (Sagar Block) (Janaharsha Estates 'N' Construction Pvt. Ltd.) situated in Survey No. 499, Raipolu Village, Ibrahimpatan Mandal, R.R. District. Any person or persons who have any lawful right, Claim, interest or title and is likely to be affected by the proposed purchase is hereby called upon to make substantiate their right, claim, interest or title to the undersigned within 7 days from the date of publication of this Notice alongwith proof of title in original, failing which, my client shall be constrained to proceed to purchase the above mentioned property.

Hyderabad.
Dt: 05-07-2024.

N.C.DAS, Advocate
105, Royal Heights Apartments,
Below Athreya Diagnostics
Near Moosarambagh X Roads
Saleemnagar, Hyderabad-500036.
Cell: 9346001005.
nuthalapaticdas.adv@gmail.com

PUBLIC NOTICE

Notice is hereby issued informing that my client Mrs. Cynthia Grace Sathuluri, W/o. Sandeep Joshi, aged 47 years, R/o. H.No. 16-1-24/248/2RT, Saidabad Colony, Hyderabad, Telangana - 500059 has entered into agreement of sale with its owner Sri P.Srinath Reddy, aged 28 years, R/o. H.No. 8-7-89/62, Chaitanya Nagar Colony, near B.N.Reddy Nagar, Hasthinapuram, Saroornagar, Vaishalinagar, Ranga reddy District, Pin-500079, Aadhar No. XXXX XXXX 4277, Cell No. 9010341194 for purchasing immovable property of open Unit No. HGL-51 (Part-A), admeasuring 300 Sq. Yards or equivalent to 250.82 Sq. Meters in H.Phase, I-Sector, Paradise, Dream City-II (Sagar Block) (Janaharsha Estates 'N' Constructions Pvt. Ltd.) situated in Survey No. 501/A, Raipolu Village, Ibrahimpatan Revenue Mandal, Ranga Reddy District under Raipolu Grampanchayat. Any person or persons who have any lawful right, Claim, interest / title is likely to be affected by the proposed purchase is hereby called upon to make substantiate their right, claim, interest or title to the undersigned within 7 days from the date of publication of this Notice along-with proof of title in original, failing which, my client shall be constrained to proceed to the execution of sale deed for the property.

Hyderabad.
Dt: 05-07-2024.

N.C.DAS, Advocate
105, Royal Heights Apartments,
Below Athreya Diagnostics
Near Moosarambagh X Roads
Saleemnagar, Hyderabad-500036.
Cell: 9346001005.
nuthalapaticdas.adv@gmail.com